# యూదయ, సమరయ మరియు గలిలయలో యేసు సువార్త ప్రకటించుట

## (Jesus Evangelizes Judea, Samaria and Galilee)

లూకా ముగ్గురు సువార్తికులను పరిచయం చేసినాడు:

స్తెఫను లూకా తెలిపిన మొదటిహతసాక్షి అయ్యాడు. అపొ. కార్య. 6:8-7:60

ఫిలిప్పు సువార్తికుడు. 8:4-40

ఇతడు అపొస్తలుడైన ఫిలిప్పు కాదు. (1:13)

ఇతడు సువార్తికుడు ఇతని ఇంటిలో పౌలు ఒకసారి విడిది చేశాడు.

ఇతడు సముద్రము ప్రక్కన కైసరయలో ఉండేవాడు.

ఇతనికి ప్రవచించు నలుగురు పెళ్లి కాని ఆడ పిల్లలు ఉన్నారు. 21:8,9

సౌలు 8:1-3; 9:1-31

"అన్యజనుల యెదుటను రాజుల యెదు టను ఇశ్రాయేలీయుల యెదుటను నా నామము భరించుటకు ఇతడు నేను ఏర్పరచుకొనిన సాధనమైయున్నాడు." 9:15 అని ప్రభువు చెప్పాడు.

స్తెఫనును రాళ్ళతో కొట్టే వృత్తాంతము నందు లూకా సౌలు/పౌలును పరిచయం చేసినాడు.

సాక్షులు సౌలు పాదముల యొద్ద తమ వస్త్రములుపెట్టిరి. 7:58 ద్వితీయో. 17:7 చూడండి.

స్తెఫను: "కృపతోను బలముతోను నిండిన వాడు." **అపొ. కార్య. 6:8**

సమాజ మందిరపువారు స్తెఫనుతో వాదించిరి గాని "మాటలాడుటయందు అతడు అగుపర చిన జ్ఞానమును అతనిని ప్రేరే పించిన ఆత్మను వారెదిరింపలేకపోయిరి." 6:10

వారు అతనికి విరుద్ధముగా అబద్ధపు సాక్షులను పెట్టిరి.

అతను మహాసభ యెదుటికి తేబడెను.

**అబద్ధపు నిందలు: 6:12-15**

మోషేకు దేవునికి విరుద్ధముగా దేవ దూషణ. ఈ స్థలమునకు ధర్మశాస్త్రమునకు విరోధముగా మాటలాడుట.ఈ నజ రేయుడైన యేసు ఈ చోటును పాడు చేసి, మోషే మన కిచ్చిన ఆచార ములను మార్చునని వీడు చెప్పగా మేము వింటి మనిరి. సభలో కూర్చున్నవారందరు అతని వైపు తేరి చూడగా అతని ముఖము దేవ దూత ముఖమువలె వారికి కనబడెను.

ఈ ఏర్పాటులో స్తెఫను యూదా అధి కారుల కొరకు వారి చరిత్రను పునర్విశదీకరించినాడు.

అతని పాఠము, మహాసభవారి కొరకు ప్రత్యేకముగా రూపొందించబడిన దేవుని చివరి సువార్త సందేశము కావచ్చును.

యేసు "యెరూషలేములోను యూదయ సమరయ దేశములయందంతటను, భూది గంతముల వరకును సాక్షులై ఉండాలని అపొస్తలులకు ఆజ్ఞాపించి నాడు. 1:8

యెరూషలేము సువార్తను మనము చూచి యున్నాము.

ఈ సువార్త ప్రణాళికలో ఏమి చూచి నామో దానిని మన మనస్సులో ఉంచు కొనుట మన అధ్యయనమునకు ప్రాము ఖ్యమైనది.

అధిపతి రక్షకుడు అయిన యేసుక్రీస్తు ద్వారా ఇది దేవుని ప్రణాళిక.

అన్ని సంఘటనలతో ఆయన పరిశుద్ధాత్మ ద్వారా అపొస్తలులను మరియు ఆయన ఎన్నుకొనిన ఇతరులను నడిపించినాడు.

అందరూ అంగీకరించునట్లుగా ఇశ్రాయేలీ యుల కథను తిరిగి చెప్పుట ద్వారా స్తెఫను వారి నిందలను త్రిప్పికొట్టాడు.

చివరగా, ఆయన యెషయా 66:1,2ను చెప్పటము ద్వారా దేవాలయమును గూర్చిన నిందను సృజించినాడు.

సమస్తము సృజించిన దేవునికి ఎవరు మందిరము కట్టగలరు?

దేవుడు యెరూషలేము ఆలయములో నివసింపడు.

అపొస్తలులు చేసిన అదే నిందను స్తెఫను మోపాడు.

"మీరు యేసుక్రీస్తును సిలువవేసినారు." 4:10; 5:30

స్తెఫను పూర్తినిందలను 7:51-53లో చూడండి.

అతని చివరి సాక్ష్యము విన్న యూదా నాయకులు కోపముతో మండిపడి అత నిని చంపినారు. 7:56

**పిలిప్పు, సమరయలో, ఒక పట్టణమునకు వెళ్ళిన సువార్తికుడు. అపొ. కార్య. 8:4-25**

యేసు విషయములోవలెనే యూదా అధి కారులు ప్రజలపై పట్టు కోల్పోయినప్పుడు బలాన్ని ఉపయోగించినారు. 8:1-3. అపొ స్తలులు, స్థానిక సంఘసభ్యులు తప్ప సంఘమంతా చెదరిపోయిరి.

ఫిలిప్పు అద్భుతములు చేయు శక్తి కలిగి ఉ న్నాడు: అవి సూచకక్రియలు, రోగు లను,

**ఫిలిప్పు మరియు ఐతియోపీయ నపుంస కుడు. అపొ. కార్య. 8: 26-40**

సాధారణ సంభాషణ: నపుంసకుడు యెషయా నుండి లేఖనము చదువుచున్నాడు. అపొ. కార్య. 8:32, 33

యేసుక్రీస్తు మరణమును గూర్చిన ప్రవచన మది. ఈ ప్రవచనం దైవావేశుడైన ఒకని ద్వారా విశదీకరించబడవలెను.

ఫిలిప్పుకు పరిశుద్ధాత్ముడు సహాయం చేసినాడు. 6:5; 8:29

| | |
|---|---|
| కుంటివారిని స్వస్థపరచుట, అపవి త్రాత్మలను వెళ్ళగొట్టుట మొ॥వి 6,7.<br>ఇది ఫిలిప్పునకు శ్రోతలను ఇచ్చినది.<br>అతడు దేవుని రాజ్యమును గూర్చియు యేసుక్రీస్తు నామమును గూర్చియు ప్రక టించినాడు. 8:5,12<br>పురుషులును స్త్రీలును బాప్తిస్మము పొందిరి. గారాడీవాడైన సీమోను కూడ పొందినాడు.<br>ఈ విధముగా సమరయలో సంఘము ఉనికిలోనికి వచ్చినది; అయితే, పరిశుద్ధాత్మ వారి ద్వారా, వారితో పని చేయుట కొరకు అపొస్తలులు వచ్చి బాప్తిస్మము పొందిన విశ్వాసులపై చేతులుంచవలసిన అవసరం ఉన్నది. 17 | యేసు బలిని గూర్చిన లేఖనం నుండి, దేవుని రాజ్యమును గూర్చి, ఆరాజ్యములో ఎలా ప్రవేశించాలో ఫిలిప్పు అతనికి బోధిం చినాడు, 8:12,35.నపుంసకుడు ఆ బోధను అంగీ కరించి, నీటి బాప్తిస్మము ద్వారా స్పందించి నాడు. పరిశుద్ధాత్మ (యేసు నడిపింపు ద్వారా) ఫిలిప్పును తీసికొనివెళ్ళినాడు. 8:39 |
| సీమోను తిరిగి జన్మింపక ముందు అబ ద్ధపు శక్తులు కలిగి ఉన్నట్లు చెప్ప కొన్నా డు. అపొస్తులులచేతులలో వాస్తవమైన శక్తిని చూచినప్పుడు దేవుని వరము కొన ప్రయత్నించి అతడు పాపము చేసినాడు.<br>అది జరుగదని పేతురు అతనికి చెప్పి నాడు. మనము నేర్చుకొనిన బోధ: విశ్వ సించిన పాపి అతని/ ఆమె దుష్ట మార్గ ముల నుండి తిరిగి వారి పాపక్షమాపణ కొరకు బాప్తిస్మము పొందు తారు.<br>ఇది దేవుని మరియు క్రీస్తు రాజ్యములో వారికి పౌరసత్వాన్ని ఇస్తుంది.<br>వారు మరల పాపమునకు తిరిగినట్ల యితే, పాపక్షమాపణ కొరకు ప్రభువుకు ప్రార్థించ వచ్చును. 8:20 నుండి. | తార్సువాడైన సౌలు. 9:1-31<br>యేసు, తననెందుకు హింసిస్తున్నావని సౌలును అడిగాడు (సంఘమును హింసించుట యేసును హింసించుటే ఎఫెసీ. 1:22, 23).<br>సౌలు స్పందన: "ప్రభువా నీవెవడవు?" అది సిలువ వేయబడిన యేసు అని సౌలు అర్థం చేసికొనినప్పుడు, యేసుక్రీస్తు, దేవుని కుమారుడని కూడ అతడు అర్థం చేసికొని నాడు. 9:20, 22<br>సౌలు అపొస్తలు పౌలుఅయినాడు, సంఘ ములు సమాధానముగా ఉన్నాయి. |

## చర్చ కొరకైన ప్రశ్నలు

ఎ. స్తెఫను కథ ముఖ్యమైన వృత్తాంతముగా ఉండినట్లు అనుకొనబడినట్లయితే; అనగా, యెరూషలేములోని హెబ్రీ భాష మాట్లాడు యూదులకు మరియు ఇశ్రాయేలంతట ఉన్న గ్రీకు భాష మాట్లాడు యూదులకు మధ్య యేసు సువార్తీకరణలో మార్పులు ఏమిటి? దయచేసి ఒక జాబితా వ్రాయుము. (సంఘ సభ్యుల కార్య క్రమములు కలిపి వ్రాయుట మరచిపోవద్దు).

బి. **ఫిలిప్పు సమరయకు వెళ్ళెను.**

1. ఫిలిప్పు సువార్త ఎక్కడ ప్రకటించినాడు? అది యేసు భూ పరిచర్య యొక్క కొనసాగించు (follow up) పని అని మనమేవిధముగా ఆలోచించెదము? యోహాను 4:1-43 చూడండి.
2. పిలిప్పు కటుంబమును గూర్చి అసాధారణమైనదేమిటి?
3. తన సందేశము వినునట్లు ఫిలిప్పు శ్రోతలను ఎలా సమకూర్చినాడు?
4. అతని పాఠములన్ని ఏ శీర్షిక క్రింద నడిపింపబడినవి?
5. ఫిలిప్పు పరిచర్యను గూర్చి లూకా తన కథ నుండి వేదాంతమునకు సంబంధించి మన మాలోచించుటకు మూడు విషయముల నిచ్చినాడు.
   ఎ. అపొస్తలుల పరిశుద్ధాత్మ బాప్తిస్మమును గూర్చి మనమేమి తెలిసికొన గలము?
   బి. ఐతియొపీయ నపుంసకుని యొక్క నూతన జన్మను గూర్చిన వృత్తాంతము నుండి స్పష్టముగా ఏమి ఏర్పాటు చేయబడినది?
   సి. క్రైస్తవుడు ఇష్టపూర్వకముగా పాపము చేయుటను గూర్చి అపొ. కార్య. 8లో మనము నేర్చుకొనగలుగు వేదాంతమును తెలుపుము.
6. పరిశుద్ధాత్మ ప్రత్యక్షత ద్వారా తెలియబడిన శక్తినందు గారడీవాడైన సీమోను ఎందుకు ఆసక్తికలిగియున్నాడు?
7. పాత నిబంధన ప్రవక్తలు పొందిన సందేశములను అర్థము చేసికొను శక్తిని పరిశుద్ధాత్ముడు అనుగ్రహించినాడని మనమెలా ముగింపునకు రావచ్చును?
8. లూకా తన కథలన్నిటిలో కంటె, ఫిలిప్పు మరియు ఐతియొపీయుని గూర్చిన వ్యక్తిగత వృత్తాంతములలోనికి అతి సన్నిహితముగా పరిశోధించినాడు. "ఇదిగో నీళ్ళు; నాకు బాప్తిస్మమిచ్చుటకు ఆటంకమేమి? అను నపుంసకుని అరుపులను లూకా తెలియ జేసినప్పుడు: ఫిలిప్పు అతనికి దేవుని రాజ్యమును గూర్చి బోధించినాడని, అపొస్తలుల కార్యములలోని మన ఇతర పార్శ్వముల నుండి మనమేమి తెలిసికొంటాము?

**సి. తార్సువాడైన పౌలు.**

1. పౌలు యేసును ఎలా శ్రమపెట్టినాడు?
2. నజరేయుడైన యేసే మెస్సియా అని పౌలు అర్థము చేసికొనినప్పుడు, విధేయత చూపుటకు పౌలుకు ఎంత కాలము పట్టినది?
3. మహాసభవారు "తమ సహనమును కోల్పోయి" బలత్కారమునకు తిరిగిరను సత్యము, తరువాత కాలములో సంఘమునకు సమాధానకరమైన వాతా వరణము సృష్టించుటలో ఎలా సహాయపడినది?
4. "భూదిగంతముల వరకు" సువార్త ప్రకటించమను యేసు ఆజ్ఞకు, పౌలు వ్యాపింపచేస్తున్న హింస ఎలా సహాయపడినది? అపొ. కార్య. 1:8 చూడండి.
5. దయచేసి, అపొస్తలుడైన పౌలు ద్వారా చెప్పబడిన రెండు మాటలను ఆలోచిం చుము. అపొ. కార్య. 23:1 మరియు 1 తిమోతి 1:12-14 చూడుము. క్రైస్తవులను శ్రమ పెట్టుట ద్వారా దేవుని సేవించుటను గూర్చి, పౌలు నిష్కాపట్యమును గూర్చి మనకదేమి తెలియ జేయుచున్నది?